ఆకాశవాణి హైదరాబాద్ కేంద్రం

ప్రాంతీయ వార్తా విభాగం

జాతీయ వార్తలు

తేదీ: 05.10.2023 సమయం 07.05 గంటలు

ముఖ్యాంశాలు

1. ప్రధానమంత్రి నరేంద్రమోదీ ఈ రోజు రాజస్థాన్, మధ్య ప్రదేశ్ రాష్ట్రాలలో పర్యటిస్తారు. 17 వేల 6 వందల కోట్ల రూపాయల విలువైన అభివృద్ధి ప్రాజెక్టులకు శంకుస్థాపన , ప్రారంభోత్సవాలు చేస్తారు.
2. తెలంగాణ లో కేంద్రీయ గిరిజన విశ్వవిద్యాలయం, పసుపు బోర్డు ఏర్పాటుకు కేంద్ర మంత్రి వర్గం ఆమోదం తెలిపింది.
3. కర్ణాటకలోని కరవు పీడిత ప్రాంతాల్లో కేంద్ర బృందం ఈ రోజు నుంచి నాలుగు రోజుల పాటు పర్యటించనుంది.
4. నేటి నుంచి ప్రపంచ కికెట్ కప్ పోటీలు ప్రారంభం కానున్నాయి. అహ్మబాదాద్ లో నేడు న్యూజిలాండ్, ఇంగ్లాండ్ తలపడతాయి.

## PM-MADHYA PRADESH

ప్రధానమంత్రి నరేంద్రమోదీ నేడు మధ్యప్రదేశ్ జబల్ పూర్ లో పర్యటిస్తారు. రోడ్డు, రైలు, గ్యాస్ పైప్ లైన్, గృహ నిర్మాణం, మంచినీటి రంగాల్లో 12 వేల 6 వందల కోట్ల రూపాయలకు పైగా వివిధ అబివృద్ధి ప్రాజెక్టులకు ప్రారంభోత్సవాలు, శంకుస్థాపనలు చేస్తారు. ప్రధానమంత్రి ఆవాస్ యోజన అర్బన్ పథకం కింద సుమారు 128 కోట్ల రూపాయల ఖర్చుతో నిర్మించిన గృహాల వల్ల వెయ్యికి పైగా కుటుంబాలకు లబ్ది చేకూరుతుంది. వివిధ జిల్లాల్లో 2 వేల 300 కోట్ల రూపాయలకు పైగా వ్యయంతో చేపట్టనున్న జల్ జీవన్ మిషన్ ప్రాజెక్టులకు ప్రధానమంత్రి శంకుస్థాపన చేస్తారు. సియోనీ జిల్లాలో వెయ్యి కోట్ల రూపాయలకు పైగా విలువైన జల్ జీవన్

మిషన్ ప్రాజెక్టును మోదీ జాతికి అంకితం చేస్తారు. రాష్ట్రంలోని నాలుగు జిల్లాల్లో చేపట్టిన ఈ ప్రాజెక్టుల వల్ల మధ్యప్రదేశ్ లోని సుమారు 1,575 గ్రామాలకు ప్రయోజనం చేకూరుతుంది. అలాగే 4 వేల 8 వందల కోట్ల రూపాయలకు పైగా ఖర్చుతో రోడ్ల మౌలిక సదుపాయాలను మెరుగుపరిచేందుకు చేపట్టే బహుళార్థ ప్రాజెక్టులను ప్రధానమంత్రి జాతికి అంకితం చేస్తారు. విజయ్ పూర్, ఔరయాన్, ఫూల్పూర్ పైప్ లైన్ ప్రాజెక్టును ప్రధానమంత్రి జాతికి అంకితం చేస్తారు. 352 కిలో మీటర్ల పొడవైన ఈ పైప్ లైన్ ను 1,750 కోట్ల రూపాయలకు ఖర్చుతో నిర్మించారు.

**NSD**

**PM-RAJASTHAN VISIT**

ప్రధానమంత్రి నరేంద్రమోదీ నేడు రాజస్థాన్ లో పర్యటించనున్నారు. జోధ్ పూర్ లో ఆయన 5 వేల కోట్ల రూపాయల విలువైన అనేక అభివృద్ధి కార్యక్రమాలకు శంకుస్థాపనలు, ప్రారంభోత్సవాలు చేస్తారు. బహిరంగ సభలో ప్రసంగిస్తారు. జోద్ పూర్ ఎయిమ్స్ లో 350 పడకల ట్రోమా సెంటర్ ను ప్రారంభిస్తారు. ఐఐటి జోద్ పూర్ క్యాంపస్ ను జాతికి అంకితం చేస్తారు. మొత్తం 1,135 కోట్ల రూపాయలతో ఈ క్యాంపస్ ను నిర్మించారు. జోద్ పూర్ ఎయిర్ పోర్టులో 480 కోట్ల రూపాయల ఖర్చుతో ఏర్పాటు చేయబోయే కొత్త టెర్మినల్ నిర్మాణానికి ప్రధానమంత్రి శంకుస్థాపన చేస్తారు. రాజస్థాన్ లో రెండు కొత్త రైళ్లను జెండా ఊపి ప్రారంభిస్తారు. పలు రైల్వే ప్రాజెక్టులను ఆయన జాతికి అంకితం చేస్తారు.

NSD

**CABINET:** కేంద్ర మంత్రి వర్గం పలు కీలక నిర్ణయాలు తీసుకుంది. పీఎం ఉజ్వల పథకం లబ్దిదారులకు మరో 100 రూపాయల సబ్సిడీ ఇవ్వాలని నిర్ణయించింది. దీంతో మొత్తం సబ్సిడీ 300 రూపాయలకు చేరనుంది. కేంద్ర సమాచార, ప్రసార శాఖల మంత్రి అనురాగ్ సింగ్ ఠాకూర్ కేంద్ర క్యాబినెట్ వివరాలను వెల్లడించారు. 1956 అంతర్ రాష్ట్ర నదీ జలాల వివాద

పరిష్కార చట్టం కింద కృష్ణా నదీ జలాల రెండో తీర్పు సంఘం విధివిధానాలను కూడా కాబినెట్ ఆమోదించింది. తెలంగాణ ఆంధ్ర ప్రదేశ్ మధ్య నదీ జలాల పంపకానికి సంబంధించిన వివాదాలను ఈ ట్రిబ్యునల్ పరిష్కరిస్తుంది, ఈ వివాద పరిష్కారంతో రెండు రాష్ట్రాలలో అభివృద్ధికి కొత్త మార్గాలు తెరుచుకుంటాయని అనురాగ్ అన్నారు. తెలంగాణలో సమక్క సారక్క గిరిజన విశ్వవిద్యాలయం ఏర్పాటుకి సంబంధించి 2009 కేంద్రీయ విశ్వవిద్యాలయాల చట్టానికి సవరణను కూడా కేంద్ర కేబినెట్ ఆమోదించింది. 889 కోట్ల రూపాయల ఖర్చుతో ములుగు జిల్లాలో ఈ విశ్వవిద్యాలయం ఏర్పాటు చేస్తారు. రాష్ట్రంలో ఉన్నత విద్య నాణ్యతను మెరుగుపరిచి విద్యా అవకాశాలను అందుబాటులోకి తీసుకురావడంతో పాటు గిరిజన కళలపై పరిశోధనలు, శిక్షణకు దోహదం చేసేందుకు అత్యాధునిక అత్యున్నత విజ్ఞానాన్ని పెంపొందించేందుకు ఈ విశ్వవిద్యాలయం తోడ్పడుతుంది. దీనివల్ల రాష్ట్రంలో గిరిజనులకు ప్రయోజనం కలగనుంది. ఈ సందర్భంగా సాంస్కృతిక శాఖ మంత్రి కిషన్ రెడ్డి మాట్లాడుతూ... జాతీయ పసుపు బోర్డ్ ఏర్పాటుకు ప్రభుత్వం నోటిఫికేషన్ జారీ చేసిందని తెలిపారు. పసుపు బోర్డు..... పసుపు వినియోగం, వాడకం గురించి అవగాహన పెంచి, భౌగోళికంగా కొత్త మార్కెట్ల ఏర్పాటుకు, ఎగుమతుల పెంపునకు దోహదం చేస్తుందని చెప్పారు. మన దేశం అతిపెద్ద పసుపు ఉత్పత్తిదారని... 30కి పైగా రకాల పసుపు మనదేశంలో పెరుగుతుందని... 20 రాష్ట్రాల్లో పసుపు సాగు జరుగుతుందని మంత్రి తెలియజేశారు.

NSD

## BIHAR NADDA

బీజేపీ జాతీయ అధ్యక్షుడు జేపీ నడ్డా ఈరోజు బీహార్‌లో పర్యటిస్తారు. పాట్నాలో బీజేపీ వ్యవస్థాపక నాయకుడు కైలాసపతి మిశ్రా జయంతి వేడుకలను ఆయన ప్రారంభించి పాల్గొంటారు. బీజేపీ జాతీయ అధికార ప్రతినిధి , కేంద్ర మాజీ మంత్రి రవిశంకర్ ప్రసాద్ పాట్నాలో మీడియాతో మాట్లాడుతూ... జేపీ నడ్డా పలు సమావేశాలు నిర్వహిస్తారని , రాష్ట్ర బీజేపీ నేతలతో కూడా సమావేశమవుతారని వెల్లడించారు. కైలాసపతి మిశ్రా శతజయంతి

ఉత్సవాల సందర్భంగా రాష్ట్రంలో అక్టోబర్ 6 నుండి నవంబర్ 3 వరకు బీజేపీ పలు కార్యక్రమాలను నిర్వహించనున్నది. రానున్న లోక్‌సభ ఎన్నికల నేపథ్యంలో రాష్ట్రంలో కుల ఆధారిత నివేదికపై వివిధ రాజకీయ పార్టీల నుంచి మిశ్రమ స్పందనలు వ్యక్తమవుతున్న నేపథ్యంలో నడ్డా పర్యటన కీలకం కానున్నది.

**NSD**

## KARNATAKA-CENTRAL TEAM VISIT

కర్ణాటకలో కరవు ప్రాంతాల్లో కేంద్ర బృందం నేటి నుంచి నాలుగు రోజుల పాటు పర్యటించనుంది. కర్ణాటక అధికారులతో కలిసి ఈ బృందం కరవు పరిస్థితిని అంచనా వేస్తుంది. బెళగావి, విజయపూర, బాగల్ పూర్, దార్వాడ్, తుముకు, చిత్రదుర్గ, బెంగళూర్ గ్రామీణ జిల్లాల్లో కేంద్ర బృందం పర్యటిస్తుంది. రాష్ట్రంలో 195 తాలుకాల్లోని 42 లక్షల హెక్టార్లలో పంట నష్టం జరిగిందని కర్ణాటక రెవెన్యూ మంత్రి కృష్ణ బైరగౌడ తెలిపారు.

**NSD**

## SIKKIM-RESCUE OPERATION

సిక్కింలో ఆకస్మిక వరదల కారణంగా గల్లంతైన 23 మంది సైనికుల కోసం గాలింపు కొనసాగుతోంది. సహాయ బృందాలు ఇప్పటి వరకు ఒక సైనికున్ని కాపాడారు. సిక్కింలో కుండపోతగా కురుస్తున్న వానలతో తీస్తానది ఉప్పొంగి ప్రవహించింది. కుండపోత కారణంగా సిలిగురి వద్ద జాతీయ రహదారి- 10 చాలా చోట్ల దెబ్బతిన్నది. పలుచోట్ల వాహనాల రాకపోకలకు అవకాశం లేకుండా రోడ్డు కుంగిపోయింది. మరికొన్ని చోట్ల తెగిపోయింది. దీంతో.. సిక్కింతో దేశంలోని ఇతర ప్రాంతాలకు రాకపోకలు స్తంభించిపోయాయి. పశ్చిమబెంగాల్ ఉత్తరప్రాంతంలోని తీస్తానది పరీవాహక ప్రాంతాలకు కూడా వరద ముప్పు పొంచి ఉందని , ఆ రాష్ట్ర ప్రభుత్వానికి హెచ్చరికలు జారీ చేశామని అధికారులు వివరించారు. పశ్చిమ బెంగాల్, ఒడిసా, ఝార్ఖండ్ రాష్ట్రాల్లోనూ బుధవారం భారీ వర్షాలు కురిశాయి. బంగాళాఖాతంలో అల్పపీడన ద్రోణి కారణంగా ఈ రాష్ట్రాల్లో మోస్తరు నుంచి భారీ వర్షాలు కురుస్తున్నట్లు భారత

వాతావరణ శాఖ తెలిపింది. మరోవైపు ప్రధానమంత్రి నరేంద్రమోదీ సిక్కిం ముఖ్యమంత్రి ప్రేమ్ సింగ్ తమంగ్ తో మాట్లాడారు. అన్ని విధాలా సాయం అందిస్తామని హామి ఇచ్చారు.

NSD

**J&K ENCOUNTER:**

జమ్మూ కాశ్మీర్ కుల్గామ్ జిల్లాలో సైన్యం ఇద్దరు ఉగ్రవాదులను మట్టు పెట్టింది. ఉగ్రవాదుల కదలికలపై సమాచారం అందుకున్న సైన్యం జమ్మూ కాశ్మీర్ పోలీసులతో కలిసి సంయుక్తంగా గాలింపు చేపట్టింది. ఎదురుకాల్పుల్లో హతమైన ఇద్దరు హిజ్బుల్ ముజాహిదీన్ ఉగ్రవాదులు పలు దాడుల్లో పాల్గొన్నారని అధికారులు తెలిపారు.

NSD

## ICC WORLD CUP-AHMEDABAD

గుజరాత్ అహ్మదాబాద్‌లోని నరేంద్ర మోదీ మైదానంలో ఐసీసీ పురుషుల ప్రపంచకప్ ఈరోజు మొదలవుతుంది. తొలి మ్యాచ్ లో న్యూజిలాండ్ , ఇంగ్లండ్ లు తలపడతాయి. ఈ నేపథ్యంలో సందర్భంగా దాదాపు 3 వేల 500 మంది పోలీసు సిబ్బందిని మైదానం , ఇతర ప్రాంతాలలో మోహరించారు. ఈ నెల 14న భారత్-పాకిస్థాన్ ల మ్యాచ్‌తో పాటు వచ్చే నెల 19న ప్రపంచ కప్ ఫైనల్‌తో సహా మొత్తం ఐదు మ్యాచ్‌లకు నరేంద్ర మోదీ మైదానం ఆతిథ్యం ఇవ్వనుందని మా ప్రతినిధి నివేదించారు. భారీ సంఖ్యలో ప్రేక్షకులు మ్యాచ్ లని చూసే అవకాశం ఉండటంతో క్విక్ రెస్పాన్స్ బృందాలు , బాంబ్ డిటెక్షన్ అండ్ డిస్పోజల్ స్క్వాడ్‌లతో సహా విస్తృతమైన భద్రతా చేశారు. గుజరాత్ క్రికెట్ అసోసియేషన్ కార్యదర్శి అనిల్ పటేల్ ఆకాశవాణితో మాట్లాడుతూ... అత్యవసర అనారోగ్య పరిస్థితులను తీర్చడానికి ప్రత్యేక వైద్య ఏర్పాట్లు చేసినట్లు తెలిపారు. దీంతో పాటు క్యాన్సర్‌తో బాధపడుతున్న 20 మంది క్రికెట్ అభిమానుల కోసం అసోసియేషన్ ప్రత్యేక వీక్షణ ఏర్పాట్లు చేసినట్లు చెప్పారు. ఇదిలా ఉండగా మ్యాచ్‌లు జరిగే రోజుల్లో అహ్మదాబాద్ మెట్రో రైలు సర్వీస్‌ను రాత్రి వేళల్లో మూడు గంటలు పొడిగించారు.

**NSD**

## SPORTS AWARD- APPLICATION

2023 సంవత్సరానికిగానూ జాతీయ క్రీడా పురస్కారాలు కోసం కేంద్ర యువజన వ్యవహారాలు, క్రీడల మంత్రిత్వ శాఖ దరఖాస్తులను ఆహ్వానిస్తోంది. అర్హులైన క్రీడాకారులు , కోచ్‌లు, సంస్థలు, విశ్వవిద్యాలయాల దరఖాస్తులను నవంబర్ 2వ తేదీలోపు Portal-dbtyas-sports.gov.in లో సమర్పించాల్సి ఉంటుంది. దరఖాస్తులను ఆన్‌లైన్ మోడ్‌లో మాత్రమే పంపాలి. ప్రతి ఏటా క్రీడా అవార్డుల కోసం మంత్రిత్వ శాఖ దరఖాస్తులను ఆహ్వానిస్తుంది. 2023 సంవత్సరానికి క్రీడా అవార్డుల కోసం దరఖాస్తులను ఆహ్వానిస్తూ www.yas.nic.in వెబ్‌సైట్‌లో నోటిఫికేషన్ ఉంచారు.

**NSD**

**NT CABINET-DECISION**

The Union Government has increased the LPG subsidy per cylinder by hundred rupees for the Ujjawala Yojana beneficiaries. Briefing the media in New Delhi today, Information and Broadcasting Minister Anurag Singh Thakur said, in a major decision, the Union Cabinet approved an increase in LPG subsidy, raising it from the current 200 rupees per cylinder to 300 rupees per cylinder for the beneficiaries under Pradhan Mantri Ujjwala Yojana.

**(S/B- Anurag Singh Thakur)**

Mr. Thakur informed that the Union Cabinet also approved terms of reference to Krishna Water Dispute Tribunal-II under the Inter-State River Water Disputes Act, 1956 for its adjudication between Telangana and Andhra Pradesh. He said, the resolution of the dispute will open new avenues of growth in both the States. He also said, the Government has also approved an amendment to the Central Universities Act, 2009 for setting up of Sammakka Sarakka Central Tribal University in Telangana.

**(S/B- Anurag Singh Thakur)**

The University will be established in Mulugu district at a cost of over 889 crore rupees. The new University will not only increase access and improve the quality of higher education in the State but also promote avenues of higher education and advance knowledge by providing instructional and research facilities in tribal art, culture, and traditional knowledge systems for the benefit of the tribal population in the

State.

**( Byte-Anurag Thakur)**

The Minister also said, the Government has also notified the establishment of a National Turmeric Board to increase awareness and consumption of turmeric and develop new markets internationally to increase exports. The National Turmeric Board will provide leadership on turmeric-related matters, augment the efforts, and facilitate greater coordination with the Spices Board and other Government agencies in the development and growth of the turmeric sector. Mr Thakur said, the goal of the Government is to increase the export of turmeric from 1600 crore rupees at present to one billion US dollars by 2030.

**<><><>Diwakar/Bhupendra/Anand 2325 HRS**

**PRIME MINISTER**

Prime Minister Narendra Modi will visit Madhya Pradesh and Rajasthan today to launch multiple development projects worth over 17, 600 crore rupees. Mr Modi will visit Jabalpur in Madhya Pradesh where he will inaugurate, lay the foundation stone and dedicate to nation development projects worth more than 12,600 crore rupees, in sectors including in road, rail, gas pipeline, housing and clean drinking water.

Prime Minister’s vision to provide housing for all will be strengthened as the Light House Project at Indore, Madhya Pradesh will be inaugurated. In a step towards realising Prime Minister’s vision of providing safe and adequate drinking water through individual household tap connections, the foundation stone of multiple Jal Jeevan Mission projects in Mandla, Jabalpur and Dindori districts worth over 2350 crore rupees will be laid. Mr. Modi will also lay the foundation stone and dedicate to nation worth multiple projects more than 4800 crore rupees for improving the road infrastructure in Madhya Pradesh. Prime Minister will dedicate rail projects worth more than 1850 crore rupees to the nation. These projects will improve rail infrastructure in Madhya Pradesh benefiting the trade and tourism in the state. In Rajasthan, the Prime Minister will lay the foundation stone and dedicate multiple development projects worth about 5000 crore rupees in sectors like road, rail, aviation, health and higher education at Jodhpur today. He will also address a public meeting.

**PKG/SK FSP-I 05.10.2023**

## BIHAR NADDA

BJP National President J P Nadda will visit Bihar today. He will inaugurate the Birth Centenary celebrations of its founder leader Kailashpati Mishra in Patna. During his visit Mr. Nadda will also interact with BJP leaders of state Unit. BJP National Spokesperson and former Union Minister Ravi Shankar Prasad told the media in Patna that during the day-long visit the BJP President will hold several meetings also. After the function of Birth Centenary Celebrations Mr. Nadda will hold separate

meetings of StateCore Committee and BJP MLAs in Patna later in the day.

The BJP Unit of Bihar has planned a line of programmes in the state from 6th October to 3rd November in commemoration of Birth Centenary celebrations of Kailashpati Mishra. The visit of Mr. Nadda is seen as significant political development in view of ongoing deliberation of constituents of I N D I A alliance for upcoming Lok Sabha elections and release of the Caste Based Survey in the state. The Survey report has attracted mixed reactions from different political parties.

**<><>DHARMENDRA/PATNA/MAIL/0610**

**SB:MANOJ SSP-I 04.10.2023**

**SIKKIM-RESCUE OPERATION**

In Sikkim, the search and rescue operation by Indian Army for the 23 missing soldiers in flash floods is continuing. One soldier has been rescued so far. His condition is stable. Troops of Trishakti Corps Indian Army launched a massive search and rescue operation to trace the 23 missing soldiers. The search operations are being undertaken under conditions of incessant rains, fast-flowing water in the Teesta River with the roads and bridges washed away at many places. By evening of the 4th of October, one soldier has been rescued and the search operations for balance 22 personnel continues. The family members of the missing persons have been contacted and informed about the situation. All other Indian Army personnel posted in Sikkim and North Bengal are safe and they are unable to contact their family members due to disruptions of mobile communication.

<><><> **Usha Sharma/Dilli Ram Dulal/Gangtok/Mail/2108HRS**

**BAIG::RB TSP-I 04.10.2023**

**RBI-WORKING GROUP**

Reserve Bank of India has constituted a Working Group to get independent inputs on the suggestions and comments received in response to the discussion paper on "Introduction of Expected Credit Loss Framework for Provisioning by Banks". The paper released in January this year, envisages a forward looking, principle-based framework for provisioning for credit risk. The Working Group, chaired by Prof. R. Narayanaswamy, former Professor, IIM Bangalore, will have eight other members, including domain experts from academia and industry as well as representatives from select banks. The group will have to recommend

factors that banks should consider for determination of credit risk, delineate the principles that will be required to be considered by banks while designing the credit risk models among others. RBI said, the recommendations of the Working Group would be duly factored in while framing the draft guidelines.

**<><><>NISHA MOHAN RANEY/MUMBAI/MAIL/2340 HRS.**

**BAIG: ROHIT TSP-I 04.10.2023**

**KARNATAKA-CENTRAL TEAM VISIT**

A Central Team is visiting Karnataka tomorrow to study the drought situation. Divided into three teams, they will survey the areas hit by drought for the next four days. The team will visit the Karnataka State Natural Disaster Management Authority in the morning where they will be briefed about the prevailing drought. Later in the day, the teams will leave for districts to gather first-hand information on the drought situation. The three teams of Central Observers are led by Central Agriculture and Farmers Welfare Ministry Joint Secretary Ajit Kumar Sahu, Central Water and Sanitation Ministry Additional Adviser D Rajsekhar, and the third team by Central Water Commission Director Ashok Kumar V.

They will visit Belagavi, Vijayapura, Bagalkote, Dharwad, Gadag, Koppal, Bellary, Vijayanagar, Chikkaballapura, Tumkuru, Chitradurga, Davangere and Bengaluru rural districts. The team will meet senior officials of the Karnataka State Government on Monday. The Karnataka Revenue Minister Krishna Byregowda had informed media persons earlier that 42 lakh hectares of crop loss including two lakh hectares of horticultural crop loss is estimated in 195 taluks in the State.

<><><> **SUDHINDRA/BENGALURU/MAIL/2329 HRS**

BAIG:ROHIT TSP-1 04/10/2023

**SPORTS AWARD- APPLICATION**

The Union Ministry of Youth Affairs and Sports has invited applications for National Sports Awards 2023. The application of the eligible sportspersons, coaches, entities and universities for the Award must be submitted at the Portal- **dbtyas-sports.gov.in** by 2nd of next month. Application received after the last date will not be considered. Applications can be sent only in online mode through a dedicated Portal. The Ministry invites applications for Sports Awards each year. The notifications inviting

applications for these sports awards for the year 2023 have been uploaded on the website **www.yas.nic.in**.

<><> Anand 2315

**BAIG::RB TSP-II 04.10.2023**

**ICC WORLD CUP-AHMEDABAD (FOR MORNING)**

Narendra Modi stadium in Ahmedabad is all set to host the ICC Men's World cup beginning today. Nearly 3,500 police personnel will be deployed at Narendra Modi stadium in Motera area and other parts of Ahmedabad during the opening match of the ICC Cricket World Cup between New Zealand and England. Our correspondent reports that Ahmedabad will host five World Cup matches including the prestigious India- Pakistan Match on 14th of this month and the World Cup Final on 19th of next mointh. A report...

**(V/C)**

***The World's largest Narendra Modi stadium is all set to host the opening match of the much-awaited ICC Men's Cricket World Cup 2023 today. In view of the massive number of spectators expected to witness the match, elaborate security arrangements including Quick Response Teams (QRT) and Bomb Detection and Disposal Team (BDDS) squads will also be deployed at key locations. Talking to Akashvani, Secretary Gujarat Cricket Association Anil Patel said the association has made special medical arrangements for the spectators to cater to any emergency. Also, the association has made special viewing arrangements for 20 critically ill cricket fans suffering from cancer who will be accompanied by their doctors and nurses.***

**<><><>Aparna Khunt/Ahmedabad/MAIL/0446 HRS.**